# కావ్యకన్యక

బి. సుబ్బారావు

భర్త కుర్చీలో కూర్చున్నాడు. భార్యని తన పాదాల దగ్గర కూర్చోబెట్టుకున్నాడు. ఆమె అతని భావగర్భితమైన ముఖమువైపు శ్రద్ధాభక్తులతో వింతగా చూస్తూంది. ప్రపంచపు నూతన రహస్యాన్ని తెలుసుకొనే సమయంలో ఉద్భవించే భావాలు ఆమె అమాయకపు ముఖాన్ని ఆవరించాయి. అతను అంతకన్న అమాయకంగా గంభీరాకృతిని దాల్చి తన నేత్రాలద్వారా జ్ఞానపు చూడ్కులను ప్రసరింపజేస్తున్నాడు. భర్త తన సంభాషణ జారీచేస్తూ అన్నాడు—"...నాప్రియమైన మీనూ, నేను గొప్ప రచయితని అయ్యే రోజులు వస్తున్నాయి. నా కలం ప్రపంచకాన్ని కలవరపరచే రోజులు నాకళ్ల ఎదుట నాట్యం చేస్తున్నాయి..." భవిష్యత్ గొప్పతనాన్ని సూచించే భావాలతో నిండిన అతని నేత్రాలనుండి సానుభూతి భరితాలైన రెండు వీక్షణలు అతని పాదాలను హత్తుకొని కూర్చొన్న భార్యపై పడ్డాయి. ఆమె భయమిశ్రితమైన మహత్తరమైన శ్రద్ధతో కన్నీటి బిందువుల్ని రాల్చింది.

అలాగున కొంతసేపు భార్యా భర్తల పరస్పరపు నేత్రాల మధ్యనుండి క్రమంగా భక్తిచూపులు, జాలిచూపులు ప్రసరించాయి. కన్నీటిని కారుస్తూ శ్రద్ధా వినయాలతోటీ, భయభక్తులతోటీ చలనరహితమైన భార్యని అశ్రువులతో తడిసిన ఆమె బుగ్గలపై భర్త ముద్దు పెట్టుకున్నాడు. తరువాత కౌగిలిలోకి లాక్కున్నాడు.




ఆరోగ్యజీవనము

మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము

అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియెడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకొనాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది. "లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

# ముందు వెనుకలు ఆలోచిస్తే

# భవిష్యత్తు తెలుస్తుంది

అవసరమైన వస్తువులు కానీ, విలాసవస్తువులు కానీ గత నాలుగేళ్లలో అనేకరెట్లు హెచ్చుగా ధరలు పెరిగిపోయినవి. కంట్రోలు పద్ధతుల ఏర్పాట్లువలన ధరల హెచ్చుదల ఆగింది. కొన్ని వస్తువుల ధరలు నిజంగా తగ్గినవికూడాను. కాని, ధరలు ఇంకా తక్కువ కావలసియున్నది. వెలలు తగ్గాలంటే, ధరల కంట్రోలుమాత్రమే చాలదు. ధరలు తక్కువ కావాలంటే ఒకటే రాజమార్గమున్నది—మీరు ధనము కూడికచేసి మిగల్చడమే.

మీరు మిగుల్చుకున్న దానిని కాపాడుకోండి: భూములు, ఇళ్లు, వస్తువులు, నగలు ఇవి యేవైనా ఈ రోజుల ధరలలో కొంటే ధననష్టమే కాని గిట్టుబాటుకాదు. వీటి ప్రస్తుత వెలలు సబబూన్యాయమూ కానంత అత్యధికంగా ఉన్నవి. నికరమైన పెట్టుబడులలో మీ డబ్బును వేయండి. ఇలాటివి అనేకంయున్నవి: ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సుబ్యాంకు అకౌంట్లు, పోస్టాఫీస్ సేవింగ్సుబ్యాంకు అకౌంట్లు, పోస్టాఫీస్ సేవింగ్సు బ్యాంక్ ఉన్నవి. సర్వోత్తమంగా ప్రభుత్వ ఋణాలలోను, దేశీయ సేవింగ్సు సర్టిఫికేట్లలోను మీ డబ్బు పెట్టుబడి పెట్టవచ్చును.

# వీలైనంత ఎక్కువగా కూడిక చెయ్యండి.

# మిగిల్చినదంతా పెట్టుబడిపెట్టండి.

మీ కూడిక మొత్తం ముసలితనంలో మీకు రక్షణ ఇవ్వగలదు. ఈనాడు డబ్బుకూడిక చెయ్యనివారు బంగారంవంటి అవకాశాన్ని గోల్పోయిన వారవుతారు.

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA-1117-TG

భార్య తన ఇరుగుపొరుగు చెలికత్తెల దగ్గర కూర్చొని తన భర్తయొక్క మహత్తును బహు ప్రయత్నాలపై ఏరిన మాటలతో వ్యక్తపరుస్తూ గంభీరాకృతుల్ని దాలుస్తూంది—"మావారు అనుభూతి కలిగినప్పుడు చటుక్కున వ్రాసుకుంటారు. ఒక వేళ అన్నం తింటూంటే అది వచ్చినట్లయితే చటుక్కున తింటూన్న అన్నం వదలిపెట్టి చెయ్యి కడుక్కొని వెళ్లి వ్రాసుకుంటారు.

"ఇలాగే ఆయన అర్ధరాత్రివేళ నిద్రనుండి లేచి పోతూ ఉంటారు. బయటికి వెళ్లినప్పుడు ఒక వ్రాతపుస్తకం ఎప్పుడూ కూడా తీసుకు వెళ్తూ ఉంటారు. ఎవరితోటీ చెప్పకండి సుమీ, ఈ మధ్య రహస్యంగా ఒక గొప్ప ఉద్గ్రంధాన్ని రచిస్తున్నారు. ఎవరికీ తెలియకుండా చటుక్కున ఒక్కసారి అది అచ్చుపడుతుంది. అచ్చు పడటంతోటే అన్ని కాపీలూ వేడివేడి పెసరట్లలాగున అమ్ముడయి పోతాయి."

◆ ◆ ◆

అర్ధరాత్రివేళ మీను గాఢనిద్ర పోతూంటే అతను ఆమెని లేపి అన్నాడు—నీకు చీకటిరాత్రి ఇష్టమా, వెన్నెలరాత్రి ఇష్టమా?" ఆమె కళ్లు నులుపుకొని, ఆవలించి, మళ్లీ పక్కమీదికి వొరగబోతూంటే అతను నిద్రమత్తు పోవటానికి ఆమె కళ్లమీద నీళ్లు పోశాడు. ఆమె గట్టిగా అరచి చటుక్కున లేచి అంది—"ఒకమూల చలి కొరుక్కు తింటూంటే మీద నీళ్లు పోస్తారేఁవిటి?"

"నీ మనోతత్వాన్ని తెలుసుకోవాలని కుతూహలం పుట్టింది. నిన్నో ప్రశ్న వేస్తాను. సరిగ్గా ఆలోచించి జవాబు చెప్పాలి."

"ఊఁ. వెయ్యండి త్వరగా."

"నిద్ర పూర్తిగా పోయిందా?"

"ఆఁ. పూర్తిగా వొదిలింది."

"మరి నీకు పూర్ణిమనాటి వెన్నెలరాత్రి ఇష్టమా, లేకపోతే అమావాస్యనాటిచీకటిరాత్రిఇష్టమా?

"మీకో?"

"ముందు నువ్వు చెప్పు. తరువాత నేఁ చెబ్తాను."

మీకు ఏది ఇష్టం అయితే నాకూ అదే ఇష్టం."

నువ్వు నీ వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు. నీ వెన్నెముకని నువ్వు బలపరచుకోవాలి. నీ రుచి నువ్వు చెప్పు."

"ఏఁవిటీ, అన్నారూ?—ఏమోనబ్బా నాకేం అర్ధకాలా మీరన్నది."

"అదంతా అనక బోధపరుస్తాలే. ముందు నే నడిగినదానికి జవాబియ్యి. మళ్లీ నా ఈ ఉత్సాహం పోయిందంటే ఇక అడగాలని ఉండదు."

"నాకేం. . .నాకు. . .నాకేమో పున్నమినాటి పండువెన్నెల ఎంతో ఇష్టం."

"చంపేవ్"

"మరి మీకో."

"మన ఇద్దరి రుచులకీ చాల తేడా ఉంది. నాకు అమావాస్యనాటి కారుచీకట్లు ఎక్కువ శాంతిని ఇస్తాయ్"

ఆమెకి పూర్తిగా తెలివి వచ్చింది.

"పోనీ ఇంకోటి చెబ్తావా?"

"అడగండి."

"నీకు ఏడ్పు ఇష్టమా, నవ్వు ఇష్టమా?"

"నాకు నవ్వే ఇష్టం."

"నాకు ఏడ్పు ఇష్టం. ఆహా ఏడ్పులో ఎంత హాయి ఉంది! ఏడ్చినప్పుడు ఉద్భవించే కన్నీటితో హృదయం తడుస్తుంది. అందులో ప్రేమ బీజాలు మొలకలెత్తుతాయ్."

ఆమె తన లోటును నిందించుకొంటూ—అంది—

క్రొత్తరకాలు: క్రొత్తపోకడలు:
నవరను బంగారు-కావలసినప్పుడు సొమ్ము చేసుకొనవచ్చును

# ఉంగరములు



ఇవి బంగారు గిల్టువేసినవి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారురేకు తొడగబడి యుంది. కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.

మా ఖాతాదారులందరు మా టి. సి. యన్. గోల్డెన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తగ్గుతున్నవి. అట్లు లేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.

వి. పి. చార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్టాక్సురోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్ప శెట్టిగారు.
గోపువారి బిల్డింగ్సు. బెజవాడ.

1944 ఏప్రిలు 1 నుండి 1944 జూలై 1 వరకు

# 15,50,00,000 రూపాయిలు

# 3% విక్టరీ·లోన్ 1957కు

మదుపు పెట్టబడినవి.

మూడు నెలల లోపున 15½ కోట్ల ధనమును ఇండియా దేశ ప్రజలు ఈ ఋణ పత్రాలు కొనడంలో పెట్టుబడి పెట్టారంటే, ఇప్పుడు లభ్యమయ్యే సర్వోత్తమమైన పెట్టుబడి పద్ధతి యిదే అని స్పష్టంగా ఋజువవుతున్నదన్నమాట.

## ఇందువల్ల మీకు కలిగే గారంటీలు :

**1.** మీ డబ్బుకు ఎట్టి ఫర్వాలేదు ఈ ఋణపత్రాలలో మీరు పెట్టే ధనము 1957 సెప్టెంబరు 1-వ తేదినాడు మీ అసలు మీకు వాపసు యివ్వబడునని గ్యారంటీ యిస్తారు. దీనికి మీ దేశ ఐశ్వర్యంయొక్క ప్రాపువున్నది. మీ డబ్బు విలువ ఎన్నడు తగ్గిపోదు.

**2.** మీకు ఆదుర్దా ఉండనక్కర లేదు మీరు పెట్టిన ధనమును రావలసిన వడ్డీ లాభంగురించి మీరు సంశయింప నక్కరలేదు. నూటికి సంవత్సరమునకు 3 చొప్పున వడ్డీ, అర్థసంవత్సరానికొకమారు చొప్పున యిస్తారనే గ్యారంటీవున్నది. మీరు కోరే ప్రకారం వడ్డీపత్రాలు క్రమం తప్పక, సరీగా, మీకు పంపి వేయబడును.

**3.** పెట్టుబడి స్వాతంత్ర్యం మళ్ళీ ప్రకటన చేసేవరకు, ఎట్టి పరిమితిలేకుండా, ఎంత మొత్తమైన ఈ ఋణపత్రాలలో మీరు పెట్టవచ్చును.

**4.** నగదు చేసుకొనే స్వాతంత్ర్యం మీకు వెంటనే డబ్బు కావలిస్తే మీ ఋణ మొత్తం మీకు వాపసువచ్చే నాటికి ముందే, ఎన్నాడైన మీరు మీ సెక్యూరిటీ పత్రాలను బజారులో అమ్మి రొక్కం చేసుకోవచ్చును.

### ఈ ఋణముగురించి త్వరగా తెలియగల సూక్ష్మ వివరాలు :

1. ఈ ఋణపత్రాలు అసలు ఖరీదుకు ఇవ్వబడును. 1957 సెప్టెంబరు 1 వ తేదీన మీసొమ్ము మీకు వాపసువచ్చును.
2. మళ్ళీ ప్రకటన చేయబడువరకు ఈ ఋణపత్రాలు అమ్మకానికి వుండును.
3. అర్ధసంవత్సరానికొకమారుచొప్పున. మార్చి 1 వ సెప్టెంబరు 15 వ తేదీలలో వడ్డీ యివ్వబడుచుండును.
4. ఈ ఋణపత్రాలు కొనడం సులువు. మీ బ్యాంకు వారికిగాని. బొంబాయి. కలకత్తా. మద్రాసు. ఢిల్లీ. కాన్‌పూర్‌లలోని ఏ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలకుగాని. ఏ గవర్నమెంటు ట్రెజరీకిగాని దరఖాస్తు చేయుడు.

తక్కువ ఖర్చు చెయ్యండి

ఎక్కువ మిగిల్చి

కూడబెట్టండి

## 3% విక్టరీలోన్ 1957కు

డబ్బు పెట్టుబడి

పెట్టండి

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖ వారి ప్రకటన.

AAA 1161 TG

"మీలాంటి పెద్దపెద్ద ఊహ లున్నవారికి నా లాంటిది భార్య అవటం ఏమిటి? ఏ బాగా చదువు కున్నదో అయితే మీకులాంటి పెద్ద కూడా ఉండును."

"అలాగు అనకు మీనూ. ఎవరైనప్పటికీ నీ సాటిరారు. నువ్వు ఇంట్లో వుండే మంచి జ్ఞానాన్ని సంపాదించవచ్చు. నేను వ్రాసిన పుస్తకాలు చదువుతూ ఉండు చాలు. నా మనోతత్వాన్ని బాగా అర్థం చేసుకోవటానికీ, నాకు మిక్కిలి అనుకూలవతివి కావటానికీ అదే దగ్గర త్రోవ."

◆ ◆ ◆

మీను అన్నం వడ్డిస్తూ భర్తతో అంది—

"పుస్తకం పూర్తి అయిందా?"

"ఆ. పూర్తి అయింది. కాని ఎవరికీ చూపాలని లేదు. అది సాధనాల మూట. దాన్ని గుప్తధనం లాగు దాచుకుంటా."

"అబ్బ. పోదురూ. అలా చెయ్యకండీ."

"మరేం చెయ్యమంటావ్?"

"దాన్ని అచ్చు వేయించండి. మీ పేరు పైకి రావటం చూచి నేను ఆనందిస్తా.

అందరి పెదవుల్లోనూ మీ పేరు మెదలుతూ ఉంటే నేను కాసులపేరు వేసుకున్నట్టు సంతోషిస్తా."

◆ ◆ ◆

శుభముహూర్తాన్న మీను భర్తని దగరఉన్న పట్నానికి ప్రయాణంకట్టి పంపింది. వెళ్లిబోయే భర్తకి, ఆవేళ అతనికోసం ప్రత్యేకంగా తయారు చేసిన అతని ఇష్టమైన పిండివంటని మూటకట్టి త్రోవలో తినమని జాగ్రత్తగా అందించింది.

ఆవేళ మీను భర్త తిన్న విస్తరిలో భుజిస్తూ అలౌకిక ఆనందాన్ని అనుభవించింది. భర్త తమలపాకుల తమ్మిలో ఆమెకి క్రొత్త రుచి కనబడింది. ఆమెకి క్షణం ఒక యుగంలాగున ఉంది.

ఈపాటికి ప్రకాశకులంతా ఉక్కిరి బిక్కిరి అయిపోతూ ఉంటారు. తన భర్తకి ఎంత డబ్బైనా ఇవ్వటానికి సిద్ధంగా ఉంటారు. ఆమెకి నాలుగు వైపులా తన భర్త పేరు గింగురు మంటూంది.

◆ ◆ ◆

## పీర్లగుండం

"ఆరుద్ర"

ఈ దేహం పంజాలో
నా చేతుల పీర్లను నిలిపి
నా గుండెల బాజా వాయిస్తున్నా.
నా నాడి పులివేషం ఆడగ
నా చైతన్యపు పంచకల్యాణీ నెక్కి
యుద్ధానికి వెళ్లిన
ఓ కుర్రాడా!
మెదడు బులాకీ పిట్ట ఏడ్వగ
నా అవ్యక్తపు గుండంలో
నరాల కర్రలు కాలగ
ఈ వాక్యం గానం చేస్తూ
ఈ దేశంలో
మా హిందూ ముస్లిం
గుండెలు రెండూ
ఒక్కటేనంటూ
తొక్కు తొక్కు
గుండం తొక్కు

మర్నాటి సాయంసంధ్యలో మీను బిందెతో మంచినీళ్లు పట్టుకువస్తూ గోవులచే రేపబడ్డ ధూళి తెరచాటున తన భర్తను చూచింది. చెంగున ఒక గెంతులో ఇల్లు చేరుకుంది. సంతోషం పట్టలేక భర్తని అడిగింది—"పండేనా?" నిరాశతో నిట్టూరుస్తూ భర్త మూటలో పుస్తకాన్ని బయటికి లాగాడు. మీను కంగారుపడి అడిగింది—"పుస్తకాన్ని అచ్చుకి ఇవ్వలేదూ?" భర్త జాలిగా అన్నాడు—"దీన్ని ఏ ప్రకాశకుడూ అచ్చు వెయ్యనన్నాడు."

మీను ఆత్మాభిమానానికి మార్మిక ఆఘాతం తగిలింది. ఆమె అవ్యక్తమైన ఆవేదనతో క్రుంగిపోయింది. అర్ధరాత్రి నిశ్శబ్దత మీను కంఠపు పలవరింతలతో మరింత నిశ్శబ్దంగా ప్రతిధ్వనిస్తూంది—"పుస్తకం ఎప్పుడు అచ్చుపడుతుంది?..."